విరామం కాదు.. సమరమే..



ఎప్పుడూ విధుల్లో తలమునకలై ఉండే సివిల్ సర్వీసు ఉద్యోగులు.. మంగళవారం ఏసీ సుబ్బారెడ్డి మైదానంలో వివిధ క్రీడల్లో హోరాహోరీగా తలపడ్డారు. ఇక్కడ జరిగిన ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెల 19 నుంచి 22వతేదీ వరకు విజయవాడ, గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసు ఉద్యోగుల క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. తొలిరోజు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, లాన్‌టెన్నిస్ పోటీలు జరిగాయి. బుధవారం కూడా ఇవి కొనసాగుతాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పాండురంగారావు తెలిపారు.



– న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం)

దూసుకొచ్చిన మృత్యువు



ఒకరిని తప్పించబోయి.. ముగ్గురిని బలిగొన్న కంటైనర్

ప్రమాద స్థలంలో గుమికూడిన ప్రజలు

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

ఆనందంగా సాగిపోతున్న ఆ కుటుంబాలపై మృత్యువుకు కన్నుకుట్టింది. అతివేగం రూపంలో వచ్చి ముగ్గురిని బలి తీసుకుంది. ఒకరిని తప్పించబోయిన కంటైనర్ డ్రైవరు బీభత్సం సృష్టించగా.. నెల్లూరు నగరంలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో తండ్రీ కుమారుడు, మరో కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయింది.

కోటి వల్లే ప్రమాదం

తిరుపతి జిల్లా కోట మండలానికి చెందిన కోటి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా- వేగంగా వచ్చిన కంటైనర్ అతడిని తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి ప్రమాదానికి కారణమైందని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదంలో కోటికి కూడా గాయాలయ్యాయి. అక్కస్మాత్తుగా ద్విచక్ర వాహనం రావడం.. బ్రేక్‌కు బదులుగా ఎక్స్‌లేటర్ నొక్కడంతో కంటైనర్ వేగం అధికమైందని పోలీసుల మరో వాదన. కంటైనర్ డ్రైవర్‌ను బిహార్‌కు చెందిన శ్రావణ్‌కుమార్ యాదవ్‌గా గుర్తించారు. క్షతగాత్రులతో పాటు అతడిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పరారయ్యాడు.

భార్య ఎనిమిది నెలల గర్భిణి...

సిరిగార్డెన్స్‌కే చెందిన సురేష్(36) స్థిరాస్తి వ్యాపారం చేస్తుంటారు. దంపతులు అన్యోన్యంగా ఉంటారు. వీరికి ఒక కుమార్తె కాగా.. ప్రస్తుతం భార్య ఎనిమిది నెలల గర్భిణి. సురేష్ జాతీయ రహదారి పక్కనే నిల్చొని ఉండగా.. మితిమీరిన వేగంతో వచ్చిన కంటైనర్ ఢీకొంది. దాంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎనిమిది నెలల గర్భిణి కావడంతో కుటుంబ సభ్యులు తొలుత భర్త మృతి చెందిన విషయం భార్యకు చెప్పలేదు. గోప్యంగా ఉంచారు. ఎట్టకేలకు విషయం తెలిసి.. శోకసంద్రంలో మునిగారు. ఆమెను ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు.

రెక్కాడితేగానీ.. డొక్కాడని జీవితాలు

రోడ్డు ప్రమాదంలో మరో

ఆసుపత్రి నుంచి ఇంటికి వెళుతూ..

నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురం సిరిగార్డెన్స్‌కు చెందిన షేక్ ఖాజా నజీమ్ మొహిద్దీన్(67) విశ్రాంత పీఈటీ. ఈయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు తౌహిద్, కుమార్తె సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తుండగా.. చిన్నకుమారుడు షేక్ ముజాహిద్ అలీ(36) నారాయణరెడ్డిపేటలోని సచివాలయంలో హెల్త్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఈయనకు వివాహ సంబంధాలు చూస్తున్నారు. తండ్రికి వైద్య సేవల నిమిత్తం ఇద్దరూ నారాయణ ఆసుపత్రికి వెళ్లారు. తిరిగి ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పెద్ద కుమారుడు, కుమార్తె సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు.




తండ్రి, తమ్ముడి మృతితో కన్నీరు మున్నీరవుతున్న అన్నాచెల్లెళ్లు



365 ఆలయాలు.. ముంగిట కోనేరులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: రాజులు, నవాబుల పాలనలో ఉదయగిరి దేదీప్యమానంగా విరాజిల్లగా- నాటి పాలన, వైభవాల గుర్తులతో చరిత్ర పుటల్లో చిరస్థాయిగా పేరు లిఖించుకుంది. ఇక విజయనగర రాజుల కాలం నాటి విశేషాలను ఇప్పటికీ పెద్దలు కథకథలుగా చెప్పుకొంటారు. అందునా శ్రీకృష్ణదేవరాయలు విష్ణుభక్తి పరాయనుడు. దాంతో ఆయన ఉదయగిరిలో *365* ఆలయాలు, వాటి ముంగిట కోనేరులు నిర్మించినట్లు పెద్దలు, చరిత్రకారులు చెబుతారు. ఎన్నో ఆలయాలు, కోనేరులు శిథిలమై కాలగర్భంలో కలిసిపోగా.. ప్రస్తుతం రెండు కోనేరులు మాత్రమే సాక్షిభూతంగా ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. అవి స్థానిక కృష్ణమందిరం వద్ద, చింతల్ వద్ద ఉండేవి. ఇవి రెండూ ఇటీవల కురిసిన వర్షాలతో జలకళను సంతరించుకున్నాయి. కోనేరుల నిర్మాణ శైలి నైతం చూపరులను అబ్బురపరుస్తుంది మరి.



రూపాయి మిద్దె.. కథేంటో తెలుసా?

రూపాయి మిద్దె.. ఇదేమిటి రూపాయికి మిద్దేమిటి అనుకుంటున్నారా.. దీని వెనుక కథ కూడా ఆసక్తికరమే. కావలి పట్టణానికి చెందిన చిట్టూరి సుబ్బయ్యశెట్టి వస్త్రవ్యాపారి. స్థానిక కచ్చేరిమిట్ట ప్రాంతంలో ఉంటూ.. పెండెం కూడలి సమీపంలో పాండురంగ వస్త్రాలయం దుకాణం నిర్వహిస్తుండేవారు. ఆ రోజుల్లో కిరాయి ఎద్దుల బండిపై వచ్చిపోతుండేవారు. 1968లో ఓ రోజు వ్యాపారం ముగించి ఇంటికి వెళుతుండగా.. ఓ బాలుడు లాటరీ టిక్కెట్ల అట్టతో ఎద్దుల బండికి అడ్డంగా నిల్చున్నాడు. లాటరీ టిక్కెట్లు, రేపే లక్కీ డ్రా ఒక్కటి కొనండయ్యా అని బతిమాలాడు. దాంతో సుబ్బయ్యశెట్టి రూపాయి ఇచ్చి టిక్కెట్ కొనుగోలు చేశారు. మరుసటి రోజు ఉదయం ఆ టిక్కెట్ నంబరుకు రూ.లక్ష తగిలింది. అలా వచ్చిన సొమ్ముతో ట్రంకురోడ్డులో భవనం నిర్మించారు. నాటి నుంచి ఈ భవనాన్ని రూపాయి మిద్దెగా పిలవడం ప్రారంభించారు. అదేపేరు స్థిరపడిపోయింది. – కావలి, న్యూస్‌టుడే

కష్టాల మడుగు.. కదలని అడుగు




మొంథా తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డిపాళెంలోని ఓ ప్రాంతం ఇలా తయారైంది. ఇళ్ల మధ్య నిలిచిన నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ సౌకర్యం లేక చెరువును తలపిస్తోంది. నీళ్లు నిలువక ముందు స్థానిక యువకులు ఈ ఖాళీ ప్రాంతాన్ని క్రీడా మైదానంగా వినియోగించుకుని వాలీబాల్ ఆడేవారు. నీరు నిలిచి దోమల ఉద్ధృతికి తోడు.. విష పురుగులతో అల్లాడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – ఈనాడు, నెల్లూరు

సొరంగ మార్గం.. సింహపురి మణిహారం

సీతారామపురం, న్యూస్‌టుడే

పల్లో.. రాష్ట్రంలోనే పొడవైన సొరంగ మార్గం జిల్లాలో ఉందని మీకు తెలుసా? ఎక్కడుందా అనుకుంటున్నారా! ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారామపురానికి వెళ్లాల్సిందే.. ఇక్కడి నుంచి కడప జిల్లాలోకి అతి పొడవైన సొరంగ మార్గాన్ని కొండల్లో నుంచి వేస్తున్నారు. ఎంత దూరమో అనుకుంటున్నారా! దాదాపు 4 కి.మీ.. త్వరలోనే వీటిలో నుంచి వెళ్లొచ్చు. ఈ మార్గంలో ప్రయాణం కొత్త అనుభూతిని ఇస్తుంది మరి.



సీతారామపురం సమీపంలో తవ్వుతున్న సొరంగ మార్గం

ఆలోచన భారతమాల పరియోజన రెండో దశలో భాగంగా విజయవాడ- బెంగళూరు నగరాల మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇది సీతారామపురం మండలం మీదుగా వెళుతుండగా.. కడప జిల్లాలోకి ప్రవేశించాలంటే మధ్యలో కొండలు అడ్డొచ్చాయి. చుట్టూ వేస్తే దూరం పెరుగుతుంది. దాంతో కొండలను తొలిచి సొరంగ మార్గం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అడుగులు వాహనాల రాకపోకలకు వేర్వేరుగా సొరంగ మార్గాలను నిర్మిస్తున్నారు. ఒక్కొక్కటి 16.7 మీటర్ల వెడల్పు, 9.8 మీటర్ల ఎత్తు, 3.68 కి.మీ. పొడవు. ఇందుకు రూ. 857.75 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు.

అనుసంధానం సొరంగ మార్గం వినియోగంలోకి వస్తే.. విజయవాడ- బెంగళూరు మధ్య దూరం గణనీయంగా తగ్గుతుంది. ప్రయాణ సమయం కలిసొస్తుంది. దీన్ని సీతారామపురం మీదుగా వెళ్లే 167జీబీ, 167బీ జాతీయ రహదారులకు అనుసంధానించనున్నారు. 3.68 కి.మీ. పొడవున నిర్మితమయ్యే సొరంగంతో జిల్లా పేరు చరిత్రలో నిలిచిపోనుంది. సింహపురి మణిహారంగా కీర్తి గడించనుంది.

ఆచరణ మ్యాక్స్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ పనులు చేస్తోంది. ఒక్కో సొరంగ మార్గంలో రోజుకు 5 కి.మీ. మేర యంత్రాలతో తొలుస్తున్నారు. ఎడమవైపు 235 మీటర్లు, కుడివైపు 315 మీటర్ల మేర పూర్తయ్యాయి. ఈ పనులు ఫిబ్రవరిలో ప్రారంభం కాగా.. 2027 ఫిబ్రవరి ఆరో తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంది.

రండి.. డబ్బు తీసుకోండి!

జిల్లాలో పదేళ్లుగా క్లెయిమ్ చేయని మొత్తం రూ.125 కోట్లు

ఈనాడు, నెల్లూరు: పద్మావతి సెంటర్, న్యూస్‌టుడే: పదేళ్లు.. అంతకు మించి లావాదేవీలు జరగని ఖాతాల్లోని సొమ్మును తిరిగి ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లాలోని 35 బ్యాంకులు ఆయా వివరాల లెక్క తీశాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రక్రియను పూర్తి చేయనున్నాయి.



నగదు వివరాలు

ఖాతాలు	5.85 లక్షలు	21,903	4,500
కేటగిరి	వ్యక్తిగత	సంస్థలు, పరిశ్రమలు	ప్రభుత్వ
నగదు (రూ. కోట్లు)	99	17	9

6.12 లక్షల ఖాతాలు.. రూ. 125 కోట్లు

ఏళ్లగా నిర్వహించని వాటిని డీఈఏఎఫ్(డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎవేర్‌నెస్ ఫండ్) ఖాతాలు అంటారు. ఇలాంటివి జిల్లాలో 6.12 లక్షలు ఉండగా- వీటిలో రూ. 125 కోట్లు ఉంది. అత్యధికంగా స్టేట్‌బ్యాంకు.. తర్వాత యూనియన్ బ్యాంకు పరిధిలో ఈ తరహా ఖాతాలు ఉండగా- పిక్స్‌డ్ డిపాజిట్, సేవింగ్స్, కరెంట్ ఖాతాలకు ప్రస్తుత నిర్ణయం వర్తిస్తుంది. ఖాతాదారుడు బ్యాంకుకు వెళ్లి.. క్లయిమ్ ఫారం నింపి.. కేవైసీకి సంబంధించిన పత్రాలు అందిస్తే సొమ్ము తిరిగి ఇచ్చేస్తారు. మృతులు ఉంటే.. కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది.

ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా సమాచారం..

నగదు తీసుకునేందుకు రావాలని ఫోన్, మెసేజ్, రిజిస్టర్ పోస్టు ద్వారా బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఖాతాదారులకు సమాచారం ఇస్తున్నారు. వారి నుంచి స్పందన లేకపోతే.. ఆ వివరాలను సచివాలయ సిబ్బందికి ఇస్తారు. వారు స్వయంగా ఖాతాదారుడిని కలిసి విషయం చెప్పే ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబరు నెలాఖరుకు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా యంత్రాంగం కసరత్తు చేస్తోంది.



బోగోలు మన లిటిల్ ఇంగ్లాండ్

జిల్లాలో లిటిల్ ఇంగ్లాండ్ ఉంది తెలుసా! ఎక్కడో ఖండాల అవతల ఉన్న ఆ ప్రాంతం ఇక్కడెలా ఉందనుకుంటున్నారా! బోగోలు వెళ్లాల్సిందే.. స్వాతంత్ర్యానికి పూర్వం ఆంగ్లేయులు బోగోలు మండలంలోని బిట్రగుంట కేంద్రంగా రైల్వే కార్యకలాపాలు సాగించేవారు. 1885లో బిట్రగుంట స్టీమ్ లోకోమోటివ్ షెడ్ ఉండేది. దీంతో ఉద్యోగుల పేరిట వచ్చిన ఆంగ్లో ఇండియన్ల పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వెయ్యి మందికి పైగా ఉద్యోగులు ఉండేవారు. క్రిస్మస్, జనవరి ఒకటో తేదీల్లో సంబరాలు చేసుకునేవారు. చర్చి, స్కూల్, రైల్వే ఇన్‌స్టిట్యూట్, ఫుట్‌బాల్ కోర్టు, బిలియర్డ్స్ టేబుల్ వంటివి ఏర్పాటు చేశారు. నాడు ఈ ప్రాంతమంతా ఆంగ్లేయులే కనిపించేవారు. సాయంత్రమైతే గిటార్లు చేతబట్టి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపేవారు. దీంతో నాడు లిటిల్ ఇంగ్లాండ్ అని పిలిచేవారు. నాటి చిహ్నాలు ఇక్కడ నేటికీ ఉన్నాయి. – బిట్రగుంట, న్యూస్‌టుడే

వేగూరు వంటకంబు.. ఓహోహో భలే పసందు

50 క్యాటరింగ్ కేంద్రాలు ఇక్కడే...

న్యూస్‌టుడే, కేవూరు: ఒక్క అడుగు ఎందరికో దారి చూపింది. ఒక్క ఆసక్తి మరెందరో ఉపాధికి బాటలు వేసింది. వంటల తయారీలో చేయి తిరిగిన నైపుణ్యం సొంతమైంది. అటు పేరుకు పేరు.. ఇటు ఆర్థిక తోడ్పాటు.. అంతేకాదండోయ్! జిల్లాలో తొలి క్యాటరింగ్ ఏర్పాటుకూ బీజం వేసింది. ఇంటికో నలభీముడు తయారవగా- రుచికరమైన వంటలంటే వేగూరు.. అక్కడి వంటగాళ్లకు తిరుగులేదనే పేరును తీసుకొచ్చింది. విదేశాలకూ ఆ కీర్తి పాకింది. మీరూ చదవండి ఆ విశేషాలు.

అలా మొదలైంది...

గ్రామానికి చెందిన వంటల సుబ్బయ్య తన చిన్నతనంలో దేవళ్ల సుబ్బారామిరెడ్డి అనే భూస్వామి వద్ద పశువుల కాపరిగా చేరారు. ఆ రోజుల్లో ఆయన ఇంట్లో కుటుంబ సభ్యులు, పనివాళ్లతో కలిపి సుమారు 60 నుంచి 70 మంది ఉండేవారు. వారందరికీ వంట చేయడం ఆ ఇంటి ఇల్లాలు తులశమ్మకు కష్టమయ్యేది. దాంతో వంట పనుల్లో సుబ్బయ్యను సహాయకారిగా నియమించుకోగా..

ఆయన వంట చేయడంలో మెలకువలు నేర్చుకున్నారు. ఆయన చేసిన వంటల రుచులు నచ్చడం.. ఆ మేరకు పేరు రావడంతో.. ఎంతో మంది పేరున్న వాళ్ల శుభకార్యాలకు వంట చేసేందుకు తీసుకువెళ్లే వారు. షావుకారు కుటుంబాలు క్రమంగా నగరాలకు వెళ్లిపోగా.. సుబ్బయ్య మాత్రం ఇప్పటికీ గ్రామంలో సుమారు 120 క్యాటరింగ్ కేంద్రాలు నిర్వహిస్తుండగా- ఒక్కో దానిలో పది నుంచి 30 మంది వరకు ఉపాధి పొందుతున్నారు. కొందరు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, దిల్లీ తదితర ప్రాంతాల్లో క్యాటరింగ్ కేంద్రాలు, హోటళ్లు నడుపుతూ రాణిస్తుండటం విశేషం.



వంటల తయారీలో గ్రామస్థులు

స్వగ్రామం వేగూరులోనే ఉండిపోయారు. అయినప్పటికీ ఈయనతో వంటలు చేయించుకుని.. అప్పట్లోనే అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ తదితర దేశాల్లో ఉన్న తమ వారి కోసం చాలా మంది తీసుకువెళ్లేవారని గ్రామస్థులు చెబుతూ ఉంటారు. ఇప్పటికీ వేగూరులో.. తమ స్వగృహాల సముదాయాల్లోనే వంటలు చేసి.. జిల్లా నలుమూలలకు వాహనాల్లో పంపడం ఇక్కడి వారి ప్రత్యేకత. సుమారు 30 రకాలు చేయడంలో సిద్ధహస్తులు.

కుటుంబాలు: 1759 | జనాభా: 6,100 | క్యాటరింగ్ కేంద్రాలు: 58 | నెల్లూరుకు దూరం: 12 కి.మీ.

పేరుకే మార్పు.. ఆచరణలో ఏదీ నేర్పు?



న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్): గత వైకాపా ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పెనుమార్పులు తీసుకొచ్చింది. స్మార్ట్ కార్డులతో పాటు రేషన్ దుకాణాల వద్ద పలు సౌకర్యాలు కల్పించింది. ఏ సరకు తీసుకున్నారు? దాని పరిమాణం ఎంత అనే వివరాలు కార్డుదారులకు తెలిసేలా అధునాతన పరికరాలు సమకూర్చింది. రూ. 3,02,60,000 వెచ్చించి 1513 అధునాతన ఈ-పోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలు పంపిణీ చేసింది. ఇంతా చేసిన ప్రభుత్వం.. స్మార్ట్‌కార్డులకు సంబంధించిన వివరాలను సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానం చేసి యంత్రాలను అప్‌లోడ్ చేయలేదు. దాంతో డీలర్ల పాత విధానంలోనే కార్డు నంబర్లు నమోదు చేసి సరకులు అందిస్తున్నారు.

రసీదులు ఇవ్వరు.. పేపర్ రోల్స్ సక్రమంగా ఇవ్వకపోవడంతో లబ్ధిదారులకు రసీదులు ఇవ్వలేకపోతున్నామని డీలర్లు చెబుతున్నారు. గతంలో ఈ-పోస్ యంత్రాలతో పాటు ఐరిస్ కిట్లు అందించగా.. 80 శాతం పౌరసరఫరాలశాఖ అధికారుల కార్యాలయాల్లోనే మూలనపడ్డాయి.

నిరుపయోగంగా కెమెరాలు.. జిల్లాలో 40వేల మందికిపైగా కార్డుదారుల వేలిముద్రలు పడటం లేదు. పలువురు తమ పిల్లల వేలిముద్రలు వేయించి సరకులు తీసుకుంటున్నారు. ఇలాంటి వారికి ఈ-పోస్ యంత్రంలోని కెమెరా ద్వారా కార్డుదారుల కనుపాప ఆధారంగా రేషన్ పంపిణీకి అవకాశం కల్పించినా.. ఐరిస్ కిట్‌కు అనుసంధానం చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

ఒక్కో పరికరం రూ. 20వేలు.. విజన్‌టెక్ 2.0 కొత్త వర్షన్ ఈ-పోస్ యంత్రం ఖరీదు ఒక్కొక్కటి రూ.20వేలకుపైనే. స్మార్ట్ కార్డులను ఇందులో స్వైప్ చేస్తే కార్డుదారుడి వివరాలు వస్తాయి. వేలిముద్రలు పడకున్నా.. యంత్రంలోని కెమెరా ద్వారా ఐరిస్ స్కాన్ చేయవచ్చు. కానీ, వినియోగించక నిరుపయోగంగా ఉన్నాయి.

ఇదీ సంగతి

చౌకదుకాణాలు: 1513
కార్డులు: 7,21,524
స్మార్ట్‌కార్డులు: 7,10,990
లబ్ధిదారులు: 20,04,581

జలం.. సంరక్షణలో మనం

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ), కలెక్టరేట్)

జిల్లాకు జల సంచయ.. జన భాగిదారి అవార్డు

నీటి సంరక్షణ.. భూగర్భ జలాల పెంపునకు చేసిన కృషికి జిల్లాకు 'జల సంచయ.. జన భాగిదారి' అవార్డు దక్కింది. తద్వారా 'సదరన్ జోన్- కేటగిరీ 3 విభాగంలో జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ నెల 28న దిల్లీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా కలెక్టర్ హిమాన్షుశుక్లా, డ్వామా పీడీ గంగాభవాని ఈ వార్డును అందుకోనున్నారు.



కలువాయి మండలంలో పంట కుంటను తనిఖీ చేస్తున్న అధికారులు

5,502 పనులు పూర్తి చేసి..

డ్వామా.. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు 5,502 నీటి నిల్వ, రీఛార్జి నిర్మాణాలు చేపట్టారు. కేంద్ర బృందం 51 పనులను ఎంపిక చేసి.. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. 'జల్‌శక్తి అభియాన్.. క్యాచ్ ది రైన్' కింద అవార్డుకు ఎంపిక చేయడంతోపాటు రూ. 25 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. జిల్లాలో పది వేల భూగర్భ జలాల రీఛార్జి పనులు లక్ష్యం కాగా- 5,502 పూర్తి చేశారు. అవార్డు రావడంపై కలెక్టర్ హిమాన్షుశుక్లా, డ్వామా పీడీ గంగాభవాని హర్షం వ్యక్తం చేశారు.

చేపట్టిన పనులు

- పంట కుంటలు 856
- ఇంకుడు గుంతలు 3,495
- ఊట చెరువులు 112
- చెక్‌డ్యామ్‌లు 166
- నీటి సేకరణ గుంతలు : 512
- రూఫ్ టాప్ నీటి సేకరణ వ్యవస్థ: 54
- రింగ్ ట్రెంచ్‌లు 12
- సరిహద్దు కందకాలు: 34
- నీటి నిల్వ కందకాలు: 14
- చెరువులో పూడికతీత: 247



(c) eenadu

13 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ నెల 13 నుంచి ఫీజు చెల్లించాలని డీఈవో ఆర్.బాలాజీరావు ప్రకటనలో పేర్కొన్నారు. రూ.50 అపరాధ రుసుంతో 26 నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు, రూ.200తో డిసెంబర్ 4 నుంచి 10 వరకు, రూ.500 అపరాధ రుసుంతో డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలన్నారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం **తేది.10-11-2025 నాటికి రూ.30,61,44,901/-లు (అక్షరాలా ముప్పై కోట్ల అరవై ఒక్క లక్షల నలభై నాలుగు వేల తొమ్మిది వందల ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.11.11.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.10-12-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత/తనఖాదారు: 1) మెస్సర్స్ శ్రీ ప్రసన్న అంజనేయ రా & బాయిల్డ్ రైస్ మిల్
యస్.నెం.296/ఎ, 296/బి, 297/ఎ, 297/బి రైస్ మిల్ కాంప్లెక్స్, అల్లిపురం గ్రామం, నెల్లూరు
ఋణగ్రహీత/హామీదారు/ తనఖాదారు /మేనేజింగ్ పార్టనర్: 2) కొంజేటి హనుమంత్ రావు, తండ్రి: కొంజేటి అంజయ్య,
4-2-301, వార్డు నెం.4, మహాలక్ష్మి గుడి దగ్గర, ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు-524002.
సహ-ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/పార్టనర్: 3) కొంజేటి హేమమాలిని, భర్త: కొంజేటి హనుమంతరావు,
4-2-301, వార్డు నెం.4, మహాలక్ష్మి గుడి దగ్గర, ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు-524002

స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1: నెల్లూరు-2, నవాబ్ పేట, రామచంద్రాపురం, హిమాలయ స్కూల్ వెనుక వైపు, సర్వే నెం.175/1, 2, 3, 4, 5 మరియు 181/4ల వద్ద డి.నెం.4/1220 తో గల 33.305 అంకణములు (266.444 చదరపు గజాలు) విస్తీర్ణం గల ఇంటి స్థలము కొంజేటి హనుమంత్ రావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** బి వెంకటేశ్వర్లు గారి స్థలం కొంతమేర మరియు రోడ్డు కొంతమేర, **దక్షిణం:** రోడ్డు, **పడమర :** పి.రమాదేవి గారి ఫ్లాట్ నెం.77లో మిగిలిన స్థలం, **ఉత్తరం:** బి వెంకటేశ్వర్లు గారి స్థలం.
ఫ్లాట్ నెం.7 లోని 7 అంకణములు 40 చదరపు అడుగుల విస్తీర్ణ గల స్థలం & ఫ్లాట్ నెం.8 లోని 25 అంకణములు 54 చదరపు అడుగుల స్థలం, పైన సూచించిన హద్దుల్లో మొత్తం విస్తీర్ణం 33.305 అంకణములు దాని అన్ని యీజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.45,00,000/- **ధరావతు : రూ.4,50,000/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- **ఆస్థి ఐడి నెం. : IDIB872059790A**

ఆస్తి-2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వేదాయపాలెం ఏరియా, టీచర్స్ కాలనీ, సర్వే నెం.37, డోర్ నెం.26-2/167 దగ్గర, లేఅవుట్ ప్లాట్ నెం.203, ఎం.డబ్ల్యూ. సం. 26/2, డి.నెం.751 (పాత), అసెస్‌మెంట్ సం. 1031046945తో గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 14.28 అంకణాలు లేదా 1028.27 చదరపు అడుగులు, మొదటి అంతస్తు విస్తీర్ణం 14.28 అంకణాలు లేదా 1028.27 చదరపు అడుగులు కలిగిన 22.50 అంకణాలు లేదా 180.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి స్థలం టెర్రస్ నివాస భవనంతో కె.హేమమాలిని గారి పేరున గలదు. **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** షేక్ మోలిన్ గారికి చెందిన ఇల్లు, **పడమర:** మంచికలపాటి వెంకట సుబ్బయ్య గారికి చెందిన ఇల్లు, **ఉత్తరం:** ఎన్.నవరత్నమ్మ గారికి చెందిన ఇల్లు.
ఇంటి స్థలం 22.50 అంకణాలు లేదా 180.00 చదరపు గజాల విస్తీర్ణం, టెర్రస్ నివాస భవనం గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 14.28 అంకణాలు లేదా 1028.27 చదరపు అడుగులు.మొదటి అంతస్తు విస్తీర్ణం 14.28 అంకణాలు లేదా 1028.27 చదరపు అడుగులు. పైన పేర్కొన్న హద్దులలో అన్ని హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.55,00,000/- **ధరావతు : రూ.5,50,000/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- **ఆస్థి ఐడి నెం. : IDIB872059790C**

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం: 10-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ **https://baanknet.com**ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నంబర్ **8291220220**, ఇమెయిల్ ID: **support.baanknet@psballiance.com** మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో** రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి **support.baanknet@psballiance.com**ని సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.**8291220220** ని సంప్రదించండి.
బిడ్డర్లు **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.
ఆస్తి తనఖీ కొరకు సంప్రదించండి: **99591 33534.**

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

చరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన చరాస్తులను ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం **తేది.03-11-2025 నాటికి OCC ఖాతా 6594678189లో రూ.22,24,01,739/-** (ఇరవై రెండు కోట్ల ఇరవై నాలుగు లక్షల ఒక వెయ్యి ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు **టర్మ్ లోన్ ఖాతా 694678214లో రూ.3,49,89,823/-** (మూడు కోట్ల నలభై తొమ్మిది లక్షల ఎనభై తొంభై లక్షల ఎనిమిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే). మొత్తం బకాయిలు **రూ.25,73,91,562/-** (ఇరవై ఐదు కోట్ల డెబ్బై మూడు లక్షల తొంభై ఒకటి వేల ఐదు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) మరియు **తేది.04.11.2025** నుండి తదుపరి వడ్డీ, ఖర్చు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.24-12-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

రుణగ్రహీత: 1) మెస్సర్స్ జోషిక పివిసి పైప్స్ (రుణగ్రహీత), ప్రొప్రయిటర్: శ్రీమతి మల్లి రజని
సర్వే నెం.206/3, పోతిరెడ్డిపాలెం(గ్రా), కోవూరు (మండలం), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524137.
2) శ్రీమతి మల్లి రజని (ప్రొప్రయిటర్), భర్త: మల్లి ప్రసన్నకుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జి నగర్, నెల్లూరు-524002,
హామీదారు: 1) శ్రీ మల్లి ప్రసన్న కుమార్, తండ్రి: శ్రీ మల్లి శంకరరావు, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జి నగర్, నెల్లూరు-524 002,
2) శ్రీ మల్లి శంకరరావు, తండ్రి: లేటు శ్రీ దశరయ్య, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జి నగర్, నెల్లూరు-524002.

యంత్రముల వివరములు (చరాస్తి)

Sl No	Item Details	Make Of Machinery / Supplier	Serial No. / Model Number	Year Of Mfg / Purchase Year	Technical Specification Of Machine	Qty	Units
1	Fully Automatic Micro Processor Extrusion Machine (Uts - 450 Kg/Hr With Equipment)	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
2	Machine - Cutter Alfa Level Uts - 450 & Others	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
3	Die Head P-250 With 110 Mm Die Ring , Mandrel, Sizer And	Unique Machinery, Ahmedabad	Na	2018	P 250 With 110 Mm Die Ring	1	Set
4	Main Panel With Capacitor Panel Of 100 Kvar	Pavani Switch Gears	Na	2018	100 Kvar	1	Set
5	High Speed Heater Cooler Mixer Dhm 250 R- Dcm 600	Digicon Machinery	Na	2018	Dhm 250 R - Dcm 600	1	No
6	Screw Barrel Set Kts 250 & 350	Tirupati Industries	Na	2018	Its 250 & 350	1	Set
7	Plastic Testing Equipment	Kaiser Technic	Na	2018		1	Set
8	Thermoforming Socketing Machinery And Other Parts	Master Preci Tools	Na	2018		1	Set
9	Frp Bottle Type Colling Tower 80 Tr	Chill Equipment	Na		80 Tr	1	Set
10	12 Tr Water Chiller And 30 Tr Cap Plate Heat Exchanger	Vanguard Cool Tech Engineers	Na	2018	12 Tr	1	Set
11	Ups Online	Riello Power India Pvt Ltd	Na	2018	160 Kva	1	Set
12	Printing Equipments With Accessories Etc	Control Print	Na	2018		2	Set
13	High Speed Heater Cooler Mixer With Hopper Loader	Digicon Machinery	Na	2018		1	Set
14	Automatic Servo Control Voltage Stabilizer Model 200 Kva	Consul Neowatt	Na	2018	200 Kva	1	No
15	Ups Online 80 Kva	Consul Neowatt	Na	2018	80 Kva	1	Set
16	Dg Set 250 Kva	Ashok Leyland / Durga Generators	Na	2018	250 Kva	1	Set
17	Thermoforming Socketing Machinery And Other Parts	Maters Prec Tools	Na	2018		1	Set
18	Screw And Barrel Set & Tank Kts 650 & Utr 450	Indo Tech Plastics	Na	2018	Kts 650 & Utr 450	1	Set
19	Extruder Kts 650 Down Stream Line	Windsor Machines Limited	Na	2018	Kts 650	1	Set
20	Extruder Kts 650 Assembly - 28 L/D	Windsor Machines Limited	Na	2018	Kts 650 Assembly - 28 L/D	1	Set
21	Transformer 315 Kva With Out Oltc		Na	2018	315 Kva	1	No
22	Lt Cables	Various Make	Na	2018	Various Rating And Size	1	Lot
23	Lab Equipment	Various Make	Na	2018	Various Rating And Size	1	Set
24	Air Compressor	Ingersollrand	2475d	2018	7.5 Hp	1	Set
25	Air Compressor	Ingersollrand	Na	2018	Na	1	Set
26	Pvc Water Tank	Na	Na	2018	1000L	1	No

రిజర్వు ధర : రూ.76,80,000/- **ధరావతు : రూ.7,68,000/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- **ఆస్థి ఐడి నెం. : IDIB6594678214**

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం: 24-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ **https://baanknet.com**ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నంబర్ **8291220220**, ఇమెయిల్ ID: **support.baanknet@psballiance.com** మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో** రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి **support.baanknet@psballiance.com**ని సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.**8291220220** ని సంప్రదించండి.
బిడ్డర్లు **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.
ఆస్తి తనఖీ కొరకు సంప్రదించండి: **99591 33534.**

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై చంద్రమౌళి

తగునా ఇలా.. మీ కోసమే కదా!

నెల్లూరు (నేరవిభాగం), న్యూస్‌టుడే: సాధారణంగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వెళుతుంటారు. ఇక్కడ చూడండి ఏకంగా అయిదుగురు ప్రయాణిస్తున్నారు. వీరు నగరంలోని వేదాయపాళెంలో నల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి విగ్రహం వద్ద నుంచి అయ్యప్పస్వామి గుడి సెంటర్‌కు వెళుతుండగా- ట్రాఫిక్ ఎస్సై చంద్రమౌళి గుర్తించి అడ్డుకున్నారు. ఒక్క వాహనంపై అయిదుగురిని ఎక్కించుకుని వెళ్లడం ఏమిటంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి.. మరోసారి ఈ తీరుగా వెళ్లవద్దని సూచించారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం **తేది.10-11-2025 నాటికి రూ.6,63,30,798/-లు (అక్షరాలా ఆరు కోట్ల అరవై మూడు లక్షల ముప్పై వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు తేది.11.11.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.24-12-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీతలు: 1) శ్రీ మానస శానిటరీ సిమెంట్ పైపులు (ఋణగ్రహీత) ప్రొప్రైటర్: శ్రీమతి మల్లి రజని,
సర్వే నెం.91/డి3, రీ-సర్వే నెం.206/3, పోతిరెడ్డిపాలెం (గ్రా), కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524137.
2) శ్రీమతి మల్లి రజని (ప్రొప్రయిటర్) భర్త: మల్లి ప్రసన్న కుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రాంజీ నగర్, నెల్లూరు-524 002.
హామీదారు: 1) శ్రీ మల్లి ప్రసన్న కుమార్ (హామీదారు), తండ్రి: శ్రీ మల్లి శంకరరావు
డి.నెం.24-2-1846, 8వ వీధి, రాంజీ నగర్, నెల్లూరు 524 002.
2) శ్రీ మల్లి శంకరరావు (హామీదారు), తండ్రి: లేటు శ్రీ దాసరయ్య, డి.నెం.24-2-1846, 8వ వీధి, రాంజీ నగర్, నెల్లూరు-524002.
3) శ్రీమతి మల్లి రజని (హామీదారు), భర్త: మల్లి ప్రసన్న కుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002.

స్థిరాస్తుల వివరములు

ఆస్తులు 1, 2 & 3: 1) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, పోతిరెడ్డిపాలెం గ్రాము పంచాయతీ, కోవూరు మండలం, పట్టా నెం.78, సర్వే నెం.91-డి3 (పాత), రీ-సర్వే నెం.206/3 (కొత్త), మొత్తం మొత్తం 102.50 అంకణాలు లేదా 820 చదరపు గజాలు విస్తీర్ణంలో ఎ.0.50 సెంట్లు లేదా 302½ అంకణాలు లేదా 2420 చదరపు గజాల ఇంటి స్థలము శ్రీ మల్లి ప్రసన్న కుమార్, తండ్రి: శ్రీ ఎం.శంకరరావు గారి పేరున గలదు.
హద్దులు: తూర్పు: గుండెబోయిన నాగేశ్వరరావు గారి ఇంటి స్థలం, **దక్షిణం:** కస్సము రాజు గారి ఇంటి స్థలం, **పడమర:** ఉమ్మడి దారి స్థలం వెడల్పు 25'-0", **ఉత్తరం:** వత్తూరు వెంకటేశ్వర్లు మరియు 6 మంది ఇతరులు మల్లి ప్రసన్న కుమార్ కు అప్పగించిన ఇంటి స్థలం మధ్య భాగం.
పైన పేర్కొన్న హద్దులలో 102.50 అంకణాలు లేదా 820 చదరపు గజాల స్థలంలో ఫ్యాక్టరీ షెడ్లు నిర్మించబడి, అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా కలదు.
2) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, కోవూరు మండలం, పట్టా నెం.78, సర్వే నెం.91-డి3 (పాత), రీ-సర్వే నెం.206/3 (కొత్త) ప్రకారం మొత్తం 100 అంకణాలు లేదా 800 చదరపు గజాలు లేదా 669 చదరపు మీటర్ల ఇంటి స్థలంలో ఎ.0.50 సెంట్లు లేదా 302½ అంకణాలు లేదా 2420 చదరపు గజాలు ఇంటి స్థలము శ్రీమతి మల్లి రజని, భార్య: శ్రీ ఎం ప్రసన్న కుమార్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: గుండబోయిన నాగేశ్వరరావు గారికి చెందిన ఇంటి స్థలం, **దక్షిణం:** వత్తూరు వెంకటేశ్వర్లు మరియు 6 మంది ఇతరులు మల్లి ప్రసన్న కుమార్ కు అప్పగించిన ఇంటి స్థలం మధ్య భాగం, **పడమర:** ఉమ్మడి మార్గం స్థలం వెడల్పు 25'-0", **ఉత్తరం:** రహదారి.
పైన పేర్కొన్న సరిహద్దులలో, 100 అంకణాలు లేదా 800 చ.గజాలు లేదా 669 చ.మీటర్ల స్థలం, దానిపై నిర్మించిన ఫ్యాక్టరీ షెడ్లుతో, అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా కలదు.
3) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, పోతిరెడ్డిపాలెం గ్రాము పంచాయతీ, కోవూరు మండలం, పట్టా నెం.78, సర్వే నెం.91-డి3 (పాత), రీ-సర్వే నెం.206/3 (కొత్త) ప్రకారం మొత్తం 100 అంకణాలు లేదా 800 చదరపు గజాలు ఇంటి స్థలంలో ఎ.0.50 సెంట్లు లేదా 302½ అంకణాలు లేదా 2420 చదరపు గజాలు ఇంటి స్థలము శ్రీ మల్లి ప్రసన్నకుమార్, తండ్రి: శ్రీ ఎం శంకరరావు గారికి చెందినది.
హద్దులు: తూర్పు: గుండబోయిన నాగేశ్వరరావు గారికి చెందిన ఇంటి స్థలం, **దక్షిణం:** పత్తూరు వెంకటేశ్వర్లు మరియు 6 మంది ఇతరులు మల్లి ప్రసన్న కుమార్ కు అప్పగించిన ఇంటి స్థలం దక్షిణ భాగం, **పడమర:** ఉమ్మడి మార్గం స్థలం వెడల్పు 25'-0", **ఉత్తరం:** మల్లి రజని గారి ఇంటి స్థలములో ఉత్తరభాగం అన్యాక్రాంతం చేయబడినది.
పైన పేర్కొన్న సరిహద్దులలో, 100 అంకణాలు లేదా 800 చ.గజాలు స్థలం, దానిపై నిర్మించిన ఫ్యాక్టరీ షెడ్లుతో, అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా కలదు.

రిజర్వు ధర : రూ.1,83,10,000/- **ధరావతు : రూ.18,31,000/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- **ఆస్థి ఐడి నెం. : IDIB3263373277ABC**

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం: 24-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ **https://baanknet.com**ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నంబర్ **8291220220**, ఇమెయిల్ ID: **support.baanknet@psballiance.com** మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో** రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి **support.baanknet@psballiance.com**ని సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.**8291220220** ని సంప్రదించండి.
బిడ్డర్లు **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.
ఆస్తి తనఖీ కొరకు సంప్రదించండి: **99591 33534.**

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

చరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన చరాస్తులను ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం **తేది.10-11-2025 నాటికి ఒసిసి ఖాతా నెం.6656735072కు రూ.4,26,40,128/-** (నాలుగు కోట్ల ఇరవై ఆరు లక్షల నలభై వేల నూట ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు **టర్మ్‌లోన్ ఖాతా నెం.6656703877కు రూ.40,10,104/-లు** (నలభై లక్షల పది వేల నూట నాలుగు రూపాయలు మాత్రమే). మొత్తం బకాయి **రూ.4,66,50,232/-లు** (నాలుగు కోట్ల అరవై ఆరు లక్షల యాభై వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) మరియు **తేది.11.11.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.24-12-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ శ్రీ విష్ణు పివిసి పైప్స్ ఫ్యాక్టరీ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: శ్రీ మల్లి ప్రసన్న కుమార్
సర్వే నెం.207, పోతిరెడ్డిపాలెం (గ్రా), కోవూరు (మం), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ – 524137
2) శ్రీ మల్లి ప్రసన్న కుమార్ (ప్రొప్రయిటర్), తండ్రి: శ్రీ మల్లి శంకరరావు,
డి.నెం.24-2-1846, 8వ వీధి రాంజీ నగర్, నెల్లూరు-524002
హామీదారు: 1) శ్రీమతి మల్లి రజని, తండ్రి: మల్లి ప్రసన్న కుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రాంజీ నగర్, నెల్లూరు-524002

యంత్రముల వివరములు (చరాస్తి)

Sl No	Item Details	Make Of Machinery / Supplier	Serial No. / Model Number	Year Of Mfg / Purchase Year	Technical Specification Of Machine	Qty	Units
1	Twin Screw Extruder Model KTS 450 with all standard features like degassing system with vacuum pump/two filters, additional throat pieces, gearbox (European make gear box) safety features, front barrel with HSS sleeve etc, AC drives and B&R touch screen PLC Control	Windsor Machines Limited	NA	2015 assumed and before	TWIN SCREW KTS 450	1	Set
2	Spring Hopper Loader with Vibrating Shieve	NA	NA	2015 assumed and before	NA	1	Set
3	Die Head Model P - 315 Suitable for pipe sizes 110 -315 mm	NA	NA	2015 assumed and before	110-315 MM	1	Set
4	Inserts of 110, 125, 140, 160, 80, 200, 225, 250, 315 mm size on P 315 Die Body (each insert includes one die ring-two mandrels + one pressure callibrator) for 4 kgf & 6 kgf pressure rating - it is having 9 sets	NA	NA	2015 assumed and before	P 315	1	Set
5	Tube Cooling Tank TCT 315/6	NA	NA	2015 assumed and before	NA	2	Set
6	Tube Traction Unit Model TTU-315/4 SERVO	NA	NA	2015 assumed and before	NA	1	Set
7	Tube Cutting Unit TUC 315 with thick thin Device	NA	NA	2015 assumed and before	NA	1	Set
8	Pipe receiving station PRS 400	NA	NA	2015 assumed and before	NA	2	Set
9	High Speed Heater and Cooler Mixer Model HSM 200 R CM 400	Neoplast Engineering Pvt LTd	NA	2015 assumed and before	NA	1	Set
10	125 KVA DG SET	Powerica CUMMINS	CP 125D5P	2015 assumed and before	125KVA	1	No
11	Electrical Panels	NA	NA	2015 assumed and before	VARIOUS RATING AND SIZES	1	Set
12	Air Compressor	Ingersoll Rand	NA	2015 assumed and before	NOT AVAILABLE	2	No

రిజర్వు ధర : రూ.17,41,000/- **ధరావతు : రూ.1,74,100/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.20,000/- **ఆస్థి ఐడి నెం. : IDIB6656703877**

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 24-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ **https://baanknet.com**ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నంబర్ **8291220220**, ఇమెయిల్ ID: **support.baanknet@psballiance.com** మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. **PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో** రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి **support.baanknet@psballiance.com**ని సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.**8291220220** ని సంప్రదించండి.
బిడ్డర్లు **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.
ఆస్తి తనఖీ కొరకు సంప్రదించండి: **99591 33534.**

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

గ్రావెల్ దందా.. చూసీచూడకుండా



కావలి మండలం రుద్రకోట సమీపంలోని తిప్పను కొందరు రెండు భారీ యంత్రాలతో గుల్లచేసి.. గ్రావెల్‌ను కావలికి తరలిస్తున్నారు. ప్రశ్నిస్తే.. ఓ ప్రజాప్రతినిధి పేరు చెప్పి బెదిరింపులకు దిగుతున్నారని.. కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే..అక్రమంగా ప్రకృతి సంపదను దోచుకుంటూ.. దాన్ని ప్రశ్నించిన వారిపై పోలీసులతో ప్రతాపం చూపుతున్నారు. దీనిపై జిల్లా మైనింగ్‌శాఖ అధికారి శ్రీనివాసరావును వివరణ కోరగా.. గ్రావెల్ తవ్వకాలకు అనుమతి లేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – ఈనాడు, నెల్లూరు

బాలికపై లైంగిక దాడి కేసులో జీవిత ఖైదు

నెల్లూరు(లీగల్): బాలిక(7)పై లైంగిక దాడికి పాల్పడినట్లు నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు మహమ్మద్ నాసిర్ హుస్సేన్‌కు జీవితఖైదుతో పాటు వివిధ సెక్షన్ల కింద రూ.40వేల జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. నెల్లూరు జాకీర్‌హుస్సేన్ నగర్‌కు చెందిన నిందితుడు మహమ్మద్ నాసిర్ హుస్సేన్ పాత ఇళ్లను కొని మరమ్మతులు చేయిస్తుంటాడు. అదే ప్రాంతంలో బాధిత బాలిక ఉండేది. పాప తల్లి ప్రతిరోజూ కూలీ పనులకు వెళ్లేది. బాలికపై కన్నేసిన నిందితుడు 2020 డిసెంబర్ 8న మధ్యాహ్నం బెదిరించి బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించాడు. అయినా బాలిక విషయం తల్లికి చెప్పింది. ఆమె పోలీసులకు ఫిర్యాదుచేయగా.. కేసు నమోదుచేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలా చేశారు. విచారణ అనంతరం న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్ వాదించారు.



మట్టి పెళ్లలు చూపుతున్న గోపాల్‌రెడ్డి

శనగ విత్తనాలా.. వ్యర్థాలా!

వింజమూరు, న్యూస్‌టుడే : సాగు చేద్దామని రైతులు వ్యవసాయ శాఖ ఇచ్చిన సెనగ విత్తనాలు తీసుకుంటే వాటిలో మట్టి పెళ్లలు, వ్యర్థాలు ఉండడంతో కంగుతిన్నారు. పుచ్చులు, సచ్చులు ఉన్నాయి. దీంతో విత్తనాలు మొలకెత్తవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలు ఇవ్వాల్సి ఉండగా ఇలా ఇచ్చారని వింజమూరుకు చెందిన రైతు గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై వింజమూరు ఏడీఏ శేషగిరి మాట్లాడుతూ సబ్‌డివిజన్ పరిధిలో జేజీ-11 విత్తనాలు 350 క్వింటాళ్లు సుమారు 200 మంది రైతులకు ఇచ్చామన్నారు. వ్యర్థాలు ఉంటే మా దృష్టికి తెస్తే వాటిని మార్చి వేరే విత్తనం ఇస్తామని వివరించారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.11,884
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.95,072
వెండి గ్రాము :	రూ.164.80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	130
లేయర్	120
బ్రాయిలర్స్	234
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	258
లేయర్ మాంసం	204



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న వీపీఆర్ ప్రతినిధులు

బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి వీపీఆర్ రూ.5 లక్షల సాయం

వింజమూరు, న్యూస్‌టుడే : మండలంలోని గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రూ. 5 లక్షల చెక్కు అందజేశారు. కర్నూలు వద్ద బస్సు ప్రమాదం జరగ్గా వీరు ప్రాణాలు కోల్పోయారు. నాడు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు చెక్కును సిబ్బంది ద్వారా మృతుడి తల్లిదండ్రులు మాలకొండయ్య, సుశీలకు మంగళవారం అందజేయించారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- 07115/07116 చర్లపల్లి-కొట్టాయం ప్రత్యేక రైలు ఈ నెల 24న చర్లపల్లి, తిరుగు ప్రయాణంలో 25న కొట్టాయంలో బయలుదేరుతుంది. జనగాం, ఖాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, త్రిసూర్, ఎర్నాకులం స్టేషన్లలో ఆగుతుంది.

అరుణ కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే : ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడిని రూ.24.5 లక్షల మేర మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. గత నెల 13న విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం ఆమెను నాలుగు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సూర్యారావుపేట పోలీసులు ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది మంగళవారం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. దీనిపై ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. అనంతరం కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు న్యాయమూర్తి బుధవారానికి (నేటికి) వాయిదా వేశారు.

EENADU eClassifieds

REAL ESTATE

PLOT FOR SALE

కాకుపల్లిలో ప్రైవేట్ ఆనుకొని 35 అంకణముల స్థలము, ఇల్లు అమ్మకమునకు కలదు. Contact ✆ 94901 25320

JOBS

Wanted Teachers to Teach 1to7th Hindi, English, Science, English Fluency is must. NGO Colony, B.V.Nagar, Nellore.Contact ✆8074451164

ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు కం. ఆపరేటర్లు, అటెండర్స్, సూపర్‌వైజర్లు కావలెను. జీతం.16,500/-. Contact ✆ 98487 71117.

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్ట్‌మెంట్‌లకు 40 సం||లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. Contact 8555993478

4 సంవత్సరాల బాబును చూసుకోవడానికి, ఇంట్లో కొన్నిచిన్న పనులు చేయడానికి కేర్‌టేకర్ కావాలి. ఆహారం, వసతి ఉచితం. జీతం Rs.12,000/-. సంప్రదించండి: 9483722248

ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & రిసెప్షనిస్ట్ కావలెను. అమృత మోటార్స్, బుజబుజ నెల్లూరు. Contact ✆ 95812 99916, 94929 34103

MARKETING/ SALES

సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావాలి స్కూల్ డిజిటల్ క్యాంపస్ సాఫ్ట్‌వేర్ సేల్స్ కోసం. జీతం Rs.15-Rs.25k + ఇన్సెంటివ్స్. సంప్రదించండి: Contact +91 90631 77811

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. Contact Number 93550 21516, www.tourtimes.in

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... వివరాలకు..
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
నెల్లూరు 80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటీ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.